## సన్నబియ్యం ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం

**కొందుర్గు, ప్రభాతవార్త, (ఏప్రిల్ 5)** : పేదలందరికీ సన్నబియ్యం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని కొందుర్గు మండల పరిధిలోని రేగడి చిల్కమర్రి గ్రామ మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం ఆయన ప్రభుత్వ చౌకధరా దుకాణంలో ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యాన్ని శనివారం లబ్దిదారులకు అందజేశారు. నాయకులు బొట్టు శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.




## పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యం

**జిల్లేడు చౌదరిగూడ,ఏప్రిల్ 5, (ప్రభాతవార్త):** గ్రామాలలోని పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం, వీరన్నపేట గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపేదప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.సన్నబియ్యంఅందుకున్న ప్రతి లబ్ధిదారుడు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు, గ్రామాలలోని ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందనిఅన్నారు.రాబోయేరోజుల్లోమరిన్నినూతన పథకాలను ప్రవేశపెట్ట నున్నట్లు ఆయన పెర్కోన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు నర్సింహులు, సలీం, అశోక్, రఘురాములు గౌడ్, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి



**జిల్లేడు చౌదరిగూడ,ఏప్రిల్ 5, (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలోని పేద ప్రజలకు అందజేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన పెర్కోన్నారు.

## వాహనాలకు ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలి

**నవాబుపేట ఎప్రిల్ 5,ప్రభాతవార్త :** వాహనాలు ఉన్న వారందరు వాటికి సంబంధించిన ధృవీకణ పత్రాలు విధిగా కలిగి ఉంగాలని ఎస్ఐ అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వాహనాల ధృవీకరణ పత్రాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధృవీకరణ పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం కలిగిఉన్న వ్యక్తివద్ద తగిన ధృవీకరణ పత్రాలు లేని పక్షంలో ఇబ్బందులతప్పవని అన్నారు. యాజవాన్యం హక్కును కోల్పోవాల్సిన దుస్థితి కూడా వస్తుందని హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో ధృవీకరణ పత్రాలు అనివార్యమని సూచించారు.ప్రతి వాహన చోధకుడు తగిన లైసెన్స్. ఎల్మెట్ కలిగి ఉండాలన్నారు. విధిగా ట్రాఫిక్ పద్ధతులు పాటించాలని సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.










## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**-200 మందికి చికిత్సలు అందించిన వైద్య బృందం**

**శంషాబాద్. ఏప్రిల్ 5. ప్రభాతవార్త :** యశోద ఆసుపత్రి సహకారంతో తొండుపల్లిలో భారతీయ జనతా పార్టీ నాయకుడు కొండ పరమేష్ గౌడ్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 11వ వార్డులోని హనుమాన్ దేవాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో స్థానికులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు. బిపి. షుగర్. కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు సాధారణ జబ్బులకు చికిత్సలు అందజేసి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొండ పరమేష్ గౌడ్ అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణ. డాక్టర్ల బృందం జై వీర్ రెడ్డి. అశోక్. రామ్ రెడ్డి. సుష్మ తదితరులు రోగులను పరిశీలించారు. దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్. దొడ్డ పెంటయ్య. కొమ్మ గంటి రాజకుమార్. శంకర్ గౌడ్. దామోదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపవద్దు

**దౌల్తాబాద్,ఏఫ్రిల్ 5,ప్రభాతవార్త:** నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపవద్దని దౌల్తాబాద్ ఎస్ఐ రవి గౌడ్ అన్నారు.విమండల కేంద్రంలో ఎస్ఐ రవిగౌడ్ తన సిబ్బందితో కలిసి వెహికిల్ చెకింగ్ నిర్వహించారు.




## బైపాస్ రహదారి పనులపై సమావేశం



**ఘట్‌కేసర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ బైపాస్ రహదారిలో చేపట్టనున్న పనులపై శనివారం ఎంపీ అధికారులతో చర్చించారు.

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ క్యాపు కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్ట అధికారి దుర్గాప్రసాద్‌తో ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు పనుల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఘట్‌కేసర్ ఓఆర్ఆర్-బైపాస్ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న రోటరీ జంక్షన్, ఎన్‌టిపిసి చౌరస్తా, మైసమ్మగుట్ట, అంకుశాపూర్ రోడ్డులో అండర్‌పాస్‌లకు సంబంధించిన అంశాలపై ఎంపీ చర్చించారు. జాతీయ రహదారులపై మంజూరై చేపట్టనున్న ప్రాజెక్టులను తస్వరమే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు







### కదలనున్న శ్రీరామ దండు ర్యాలీ

**మాడ్గుల ఏప్రిల్ 5 ప్రభాతవార్త** : మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామం నుండి శ్రీరామ దండు ర్యాలీ బయలుదేరి ఉన్నట్లు శ్రీరామ దండు వ్యవస్థాపక అధ్యక్షులు దండు శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటన తెలిపారు. శనివారం ఆర్కపల్లి కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పతి ఒక్కరు ఇంటికొక బండి బండి కొక జెండా అని నినాదంతో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.












# ఘనంగా బాబూ జగ్జీవన్ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్5,ప్రభాతవార్త:** సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ అని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు,మాజీఎమ్మెల్యేమంచిరెడ్డికిషన్‌రెడ్డి కొనియాడారు. ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం నిర్వహించిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లోఆయనపాల్గొనిజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూళమాలలు వేసినివాళులర్పించారు.ఆయనవెంట ఇబ్రహీంపట్నం మున్సాపాలిటీ మాజి ఛైర్మన్ భరత్ కుమార్, మాజి ఎంపిపి కృపేష్, నాయకులు రమేష్ గౌడ్, తదితరులున్నారు.

ఫోటో రైటప్ 06ఐబిపి

భారతమాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూళమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట మాజి జడ్పిటిసి మహిపాల్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, పార్టీ శ్రేణులు ు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌రూరల్,ఏప్రిల్5,** ప్రభాత వార్త: బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు బాబు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ, కాచవాని సింగారం, ప్రతాప సింగారం తదితర గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.







ధారూర్‌లో..

**ధారూరు,ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అనగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని మండలంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, దళితులు ,అనచివేతకు గురైన వర్గాల వారికి అండగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు అని చెప్పారు. స్వాతంత్ర సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు.

చౌడపూర్ లో..

**చౌడపూర్,ఏప్రిల్ 5ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం చౌడపూర్ మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బడుగు,బలహీనవర్గాలసంక్షేమంకోసంఎంతోకృషి చేశాడని,జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ, ఉప ప్రధానిగాఅణగారినవర్గాలఅభివృద్ధికోసం ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. వివిధ మండల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు, సభ్యులు, యువకులు, ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

ౖటప్:చౌడపూర్ మండల కేంద్రంలోజగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పోటోనెం : పిఆర్‌జి02

షాబాద్‌లో ..

**షాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** షాబాద్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో భారతదేశ తొలి ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **మొయినాబాద్‌లో..**

**మొయినాబాద్,ఏప్రిల్5,ప్రభాతవార్త** :మొయినాబాద్ మున్సిపాలీటిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో మొయినాబాద్ మండల ఎమార్పీఎస్ అధ్యక్షులు కొండిగారి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి హాజరైన కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ పామేన భీమ్‌భరత్ ఘణంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళుఅర్పించారుs,, **మొయినాబాద్‌లో..**

**మొయినాబాద్,ఏప్రిల్5,ప్రభాతవార్త** :మొయినాబాద్ మున్సిపాలీటిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో మొయినాబాద్ మండల ఎమార్పీఎస్ అధ్యక్షులు కొండిగారి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి హాజరైన కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ పామేన భీమ్‌భరత్ ఫ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళుఅర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుసవలను ఆయన అందించారని, పీడిత వర్గాలకు సరైన న్యాయం దక్కాలని ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుచేశారు,,










**ఘట్‌కేసర్,ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దళిత జనోద్దరణకు స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం అందించిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ-సర్దార్‌పాపన్న చౌరస్తాలోని డానో కంపెనీ వద్ద శనివారం జరిగిన మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం 117వ జయంతిలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వజ్రేశ్‌యాదవ్, సుధీర్‌రెడ్డిలతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

తాండూరులో..

**తాండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** : బడుగు బలహీనవర్గాలతో పాటు దళితుల హక్కుల కోసం పోరాటాలు చేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు అని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంతోని జగ్జీవన్‌రామ్‌లో ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు రాష్ట్ర చీఫ్ విఫ్ మహేందర్‌రెడ్డి హాజరయ్యారు ఈసందర్భంగా జగ్జీవన్‌రామ్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూ..

స్వాతంత్య్ర సమర యోధుడుగా, దేశానికి ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దళితుల హక్కుల కోసం పోరాడి అభ్యున్నతికి కృషి చేశారని గుర్తుచేశారు. సామాజిక సమానత్వంపై అందరిని చైతన్య పరిచిన సేవామూర్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా తాండూరులో అసంపూర్తిగా ఉన్న జగ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి రూ.10లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.







